


**ఈ వీడియో లో మనం టేబుల్ నేప్ కిన్ కి అంచులు ఎలా కుట్టాలో నేర్చుకుందాము .అంచులకు లెస్ కుడితే దేనికైనా ఒక అందాన్ని జోడిస్తుంది**



దీనికి మనకి ఒక నేప్ కీన్, లేస్ కొన్ని బీడెడ్ పిన్స్ కావాలి

నేప్ కిన్ పైభాగానికి వచ్చేలా చదునుగా పరచండి.. నేప్ కిన్ మూలకు ఒక ఇంచి దూరం ఉంచి అంచులో లేస్ లు పెడుతూ వెళ్ళండి , అది కదిలిపోకుండా బీడెడ్ పిన్స్ పెట్టండి

అలా నేప్ కిన్ కు బీడేడ్స్ ఒక వరుసలో పెడుతూ వెళ్ళండి మీరు మూలకు చేరుకున్నప్పుడు లేస్ కొంచెం ముడిచి మూల ఫినిషింగ్ కచ్చితంగా ఉండేలా చూడండి మూలలో అది కదలకుండా బీడెడ్ పిన్ పెట్టండి

అలా నేప్ కిన్ కి లేస్ లు అన్నీ మూలాల బీడెడ్ పిన్ లు పెడుతూ వెళ్ళండి ..అలా మధ్య మద్య లో పిన్ లు పెట్టండి ,అది మీరు కుట్టేటప్పుడు పనికొస్తుంది

మీరు లేస్ లు పెట్టడం ప్రారంభించిన దగ్గరకు చేరుకున్నాక లేస్ ని అర ఇంచ్ ఎక్కువగా ఉండేలా కట్ చెయ్యండి

దాన్ని ముందున్న లేస్ పై సరిగ్గా పెట్టి పిన్ ఉన్న చివరి కిందకి ఉండేలా చూడండి ..ఈరెండు చివరలకు మళ్ళీ బీడెడ్ పిన్స్ పెట్టండి అలా మీరు వాటిపైనా కుడుతున్నప్పుడు అవి కదిలిపోకుండా ఉంటాయి

ఇప్పుడు సిద్ధం చేసిన నేప్ కిన్ ని కుట్టు మిషన్ దగ్గరకు తీసుకెళ్ళండి.

లేస్ లోపలి భాగం సరిగ్గా సూది కిందకి వచ్చేలా నేప్ కిన్ పెట్టాలి , స్టిచ్ పేటన్ సెలక్టర్ ను B&C మద్యలో పెట్టాలి ..స్టిచ్ లెంగ్త్ నాబ్ ను 2, 3 మధ్యలోకి పెట్టాలి .










మనం కుట్టడం మొదలు పెట్టె ముందు మొదటి బీడెడ్ పిన్ తీసేయాలి , అలా చేస్తే సూది విరిగిపోకుండా ఉంటుంది అలా మనం కుడుతున్నప్పుడు బీడెడ్ పిన్స్ తీస్తూ వెళ్ళాలి..మిషన్ స్టార్ట్ చేసి మనం నేరుగా లైన్ లోనే కుడుతున్నామా అనేది చూసుకోవాలి.

మనం  మూలకు చేరగానే బ్యాలన్స్ వీల్ ని మీ చేత్తో మీ వైపు తిప్పి నీడిల్ కిందకి బట్టపైకి దించాలి ..
తరువాత ప్రెషర్ ఫుట్ పైకి తీసి నేప్ కీన్ ఇంకో వైపు కి దింపాలి ..మీరు కుట్టడం ప్రారంభించే  ముందు  ప్రెషర్ ఫుట్ ని మళ్ళీ కిందకి దించాలి

అలా నాలుగు మూలాలు కుట్టేసే వరకు కుట్టడం కొనసాగించండి. పూర్తి అయిన  తరువాత ప్రెషర్ ఫుట్ పైకి తియ్యండి , నేప్ కిన్ బయటికి తీసి అదనపు దారాన్ని కట్ చెయ్యండి

ఇప్పుడు మీ అందమైనా నేప్ కిన్ రడీ గా ఉంది , అది మీకు ఎన్నో ప్రశంసలు తెచ్చి పెడుతుంది.

లేస్ లు కుట్టడానికి జిగ్ జగ్ పేటన్ ఉపయోగించడం మంచిదని మా సలహా , కానీ మీరు ప్రయోగాలు చేసి మీకు ఏదీ నచ్చితే దాన్ని ఉపయోగించండి , ఇక కానివ్వండి , మీ క్రియేటివిటీ ని చూపించండి , మీరు మీ బట్టలకు ఇంట్లో వస్తువులకు అంచుల్లో లేస్ కుట్టడం ద్వారా వాటికి మీ దైనా శైలి లో ఒక ప్రత్యక అందాన్ని అద్దవచ్చు!